నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సిద్దిపేట

శుక్రవారం 24 నవంబర్ 2023
FRIDAY, NOVEMBER 24, 2023 | SIDDIPET | పేజీలు : 12 PAGES




హుస్నాబాద్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న హోంమంత్రి మహమూద్ అలీ

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలే

## 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీలేదు..

- ముస్లింకు డిప్యూటీ సీఎం, హోంమంత్రి పదవి ఇచ్చి గౌరవించిన ఘనత సీఎం కేసీఆర్‌దే
- విద్యార్థుల కోసం మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేశారు..
- వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిద్దాం
- హుస్నాబాద్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనంలో హోంమంత్రి మహమూద్ అలీ

12

హుస్నాబాద్‌లో జరిగిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన ముస్లింలు

కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలు నమ్మి హస్తం గుర్తుకు ఓటేస్తే ముస్లింలకు కష్టాలు తప్పవని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. హుస్నాబాద్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో గురువారం జరిగిన నియోజకవర్గ స్థాయి ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్ పాలన సర్వ మత సౌభ్రాతృత్వానికి నిదర్శనమని పేర్కొన్నారు. 50ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ముస్లింలకు ఒరిగిందేమీ లేదని విమర్శించారు. సీఎం కేసీఆర్ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూళ్లను ప్రారంభించి ముస్లిముల పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారని గుర్తుచేశారు. బడ్జెట్‌లో ముస్లిం మైనార్టీలకు ప్రత్యేక నిధులు కేటాయించారని చెప్పారు. కేవలం పదేండ్లలోనే ముస్లింల కుటుంబాల్లో వెలుగులు నింపిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్, ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని పిలుపునిచ్చారు.

– హుస్నాబాద్, నవంబర్ 23




దుబ్బాక మండలం చీకోడులో ప్రజలకు అభివాదం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత, పక్కన జడ్పీ చైర్‌పర్సన్ రోజాశర్మ

# బీజేపీని నమ్మితే మునుగుడే..

ఎమ్మెల్యే రఘునందన్ చేసిందేమీ లేదు

- మోసపోతే గోసపడతాం.. జర జాగ్రత్త
- మీ బిడ్డగా ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి సతీమణి మంజులత
- దుబ్బాక మండలం చీకోడు, కమ్మర్‌పల్లి గ్రామాల్లో ప్రచారం
- పల్లెల్లో బ్రహ్మరథం పట్టిన ప్రజలు



12


కమ్మర్‌పల్లిలో మంజులతకు స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

# ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతు ఖాయం

## డిపాజిట్ల కోసమే బీజేపీ, కాంగ్రెస్ పోటీ

- ఆరునూరైనా హ్యాట్రిక్ సీఎం కేసీఆరే
- కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను ప్రజలు నమ్మరు
- ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి
- కుకునూరుపల్లి మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం
- పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు

ప్రతిపక్షాలకు డిపాజిట్లు గల్లంతు కావడం ఖాయమని ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలంలోని లకుడారం, ముద్దాపూర్, మంగోల్, చిన్నకిష్టపూర్, పీటీ వెంకటాపూర్, ఎల్లాయిగూడ గ్రామాల్లో గురువారం ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముచ్చటగా మూడోసారి కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. బీజేపీ, కాంగ్రెస్ నేతల మాటలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. డిపాజిట్ల కోసమే బీజేపీ, కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రభుత్వంపై లేనిపోని విమర్శలు చేస్తున్నార న్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఇంటింటికీ సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

– కొండపాక(కుకునూరుపల్లి), నవంబర్ 23

12



కుకునూరుపల్లి మండలం లకుడారంలో మాట్లాడుతున్న ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి

# సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి

- అందమైన పొదరింట్లోకి రాక్షసులను రానివ్వొద్దు
- బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయం
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- చేర్యాలలో బీఆర్ఎస్ యూఎస్ఏ అధ్యక్షుడు తన్నీరు మహేశ్‌రావు

9

# ఏర్పాట్లను పరిశీలించాలి

- ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి
- జిల్లా ఎన్నికల అధికారి ప్రశాంత్ జీవన్ పాటిల్
- కలెక్టరేట్‌లో మైక్రో అబ్జర్వర్లకు శిక్షణ

12


కలెక్టరేట్‌లో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్